


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

సోమవారం | 27 | ఏప్రిల్ | 2026 | పేజీలు 11 | www.manamepaper.com


# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు సూచించారు. గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, రంగారావుపల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్, గంగాధర, బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురికా వద్దని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రైతుల వివరాలు వెంట వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సింగల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచులు బీర్ల ఆనందం, దాసరి శంకరయ్య, రెండ్ల శ్రీనివాస్, కడారి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

- పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా, ఆర్యవైశ్యులు



**కరీంనగర్ ఏప్రిల్ 26(మనం బ్యూరో) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్యవైశ్య ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్యవైశ్యుల..

- మిగతా 2లో..



మిగతా 2లో..

# డంపింగ్ యార్డు రద్దు కోసం గళమెత్తిన రజకులు

**హుజురాబాద్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** ఉద్యమాల గడ్డగా పేరొందిన హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో కాష్టాల గడ్డగా మారే ప్రమాదం ఉందని రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న నిరవధిక దీక్షకు ఆదివారం హుజురాబాద్ రజక సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చౌరస్తా వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయికృష్ణ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా పట్టణ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. కాలుష్యం పెరిగి అనారోగ్య సమస్యలు ఉద్భృతమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

- మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన
- ఉద్యమాల గడ్డ హుజురాబాద్
- డంప్ యార్డు ఏర్పాటుతో స్మశానంగా మారబోతుంది
- రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ

# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే నష్టం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



2

## డంపింగ్‌యార్డు రద్దు కోసం గళమెత్తిన రజకులు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మె తరహాలోనే డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక పోచయ్య, సారయ్య, శ్రీనివాస్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, కొండపాక లక్ష్మి, కొలిపాక లలిత, రామారపు రాధా, పలకల ఈశ్వర్ రెడ్డి, కట్టుకూరి మల్లారెడ్డి, రత్నం, ప్రభాకర్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుంద న్నారు. జిల్లాలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో వివిధ రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఆర్యవైశ్యులు మహత్తరమైన సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుండడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లోనూ ఆర్యవైశ్యులకు మరింత అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమం తో పాటు వైశ్య భవనం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శిస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులకు వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆర్యవైశ్యుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాము విస్తృతంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు సహాయం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓ కే మహేశ్వర్ కార్పొరేటర్లు వంగాల పవన్ కుమార్ కొలిపాక రమ్య శ్రీనివాస్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం నాయకులు చిదుర సురేష్ కటకం వెంకటరమణ పలువురు అధికారులు ఆర్యవైశ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కవిత పార్టీతో బిఆర్ఎస్ పార్టీకే నష్టం


పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 26 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ కలహాలతో పేద బలహీన వర్గాల పార్టీలో చిరుస్తూ వాటికి నష్టం కాంగ్రెస్ కి కాదని బిఆర్ఎస్ పార్టీకే అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో ఆర్టీసీ కార్మికులు 50 రోజులను రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉండు ప్రతి ఒక్కరి సంక్షమానికి పాటుపడుతుందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ సజాద్, శ్రీకాంత్, శ్రీనివాస్, సతీష్ ,రహీం, సదానందం తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హిందూధర్మం అంటే మతం కాదు, జీవన విధానం




మానకొండూరు ఏప్రిల్ 26(మనం న్యూస్) : హిందూధర్మం అంటే మతం కాదు, జీవన విధానం అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందల సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ ఉప మండలం ,శ్రీరామ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందల సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం , సనాతన ధర్మం కు శాశ్వత చిరునామా భారతదేశమే అన్నారు. అందుకే ప్రపంచ దేశాల్లో అన్నింటికంటే భారత దేశానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలన్నారు. దేశ ప్రగతికి సత్యం, ధర్మం వంటి విలువలను ఆచరించడం అవసరమని తెలిపారు. పంచ పరివర్తనల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని , ఆ దిశగా ముందుకు కొనసాగాలని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. హిందూ సమాజం ఐక్యత తో ఉండాలన్నారు. హిందూ ధర్మ రక్షణ, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి నడుం బిగించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళన సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ అల్పాహారం, మజ్జిగ ను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సరఫ్ రామకృష్ణ , గర్రెపల్లిమహేశ్వర శర్మ అయ్యగారు , మహిళా వక్త అనుపమ లతో పాటు సదాశివ పల్లి, మానకొండూర్ , ముంజంపల్లి, శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, ఈదులగట్టపల్లి,గ్రామాల హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుక





మల్లాపూర్ ఏప్రిల్ 26 (మనం న్యూస్) ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవి మాత జయంతి వేడుకను. ఆదివారం మండల కేంద్రంలో గల వాసవి మాత ఆలయంలో మండల అధ్యక్షులు సోమ అశ్విన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించా రు. అనంతరం అమ్మ వారి విగ్ర హంకు అభిషేకం, అర్చనలు, మరి యు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్ర సాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మా ట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభు త్వం వాసవి మాత జయంతిని అ ధికారికంగా ప్రకటించడం చాలా హ ర్షనీయమని తెలిపారు. ఈ వేడుక లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎ లాల జలపతి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రభుత్వం వాసవి మా త జయంతి అధికారికంగా ప్రక టించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కాల్వ సు జాత గుప్తా కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుల చిత్ర పటాలకు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అశ్విన్ కుమార్ కార్యవర్గం తో కలిసి జలపతి రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మం లో రాగల్ల వెంకటేశ్వర్ లు , శివ శ్రీనివాస్, మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, గాదె మనోహ ర్, సామ కళ్యాణ్, సంగం శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, నరేష్, ఆనంద్ గౌడ్ మరియు ఎర్ర రమేష్ తో పాటు ఆయా గ్రామాల ఆర్య వైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన సత్రానికి విరాళం

మల్యాల, ఏప్రిల్ 26( మనం న్యూస్ ): జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో నిత్యాన్నదాన సత్రానికి భక్తులు ఉదారంగా విరాళాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా హన్మకొండకు చెందిన కె. విక్రమ్ కుమార్, కీర్తన దంపతులు ఆలయానికి విచ్చేసి, భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహణ కోసం రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏఈఓ.హరిహర్నాథ్‌కు అందజేసి, దానికి సంబంధించిన రశీదును పొందారు. అనంతరం దంపతులు స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.



# లక్సెట్టిపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం



లక్షెట్టిపేట ఏప్రిల్ 26 (మనం న్యూస్) : లక్సెట్టిపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, వాసవి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రభుత్వ పండగలో చేర్చినందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వాసవి మాత విగ్రహానికి అభిషేక కార్యక్రమం నిర్వహించి , మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆర్యవైశ్యులందరూ పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతిని ప్రభుత్వ వేడుకగా జరుపడం ఆనందంగా ఉందన్నారు. వాసవి మాత ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు నల్మాస్ కాంతయ్య, జిల్లా అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చెట్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ మైలారపు సుధాకర్, మంచిర్యాల జిల్లా వైశ్య సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి నరేందుల సాహితి, యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం వికాస్, నాయకులు నల్మాస్ శ్రీనివాస్, ఒజ్జల శ్రీనివాస్, పాలకుర్తి రామన్న, లచ్చన్న, మహేందర్, కొంజర్ల శ్రీనివాస్, గంప రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం




పెద్దపల్లి/ఎలిగేడు 24 (మనం ప్రతినిధి) : హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ విష్ణుసేవానంద గిరి స్వామీజీ పిలుపునిచ్చారు. స్థానిక ఎలిగేడు మధుర ఫంక్షన్ హాల్ ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని ఆచరించాలని వివరించారు, కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు, దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. మరొక వక్త విశ్వహిందూ పరిషత్తు జిల్లా మాతృ శక్తి సంయోజక ఠాగూర్ తారాబాయి మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నార. సమ్మేళనంలో విద్యాభారతి పాఠశాల విద్యార్థుల సనాతన ధర్మ ఆచరణ నాటిక అందరిని ఆకట్టుకుంది. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు రాజారెడ్డి గారు ,కోశాధికారి జనార్ధన్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు..వివిధ గ్రామాల నుండి హిందూ బంధువులు తరలివచ్చి పాల్గొన్నారు.

# ప్రజలకు నీటి సమస్య లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం




ఇల్లందకుంట, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఇల్లందకుంట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు వేసవికాలం నేపథ్యంలో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సర్పంచ్ దార సురేష్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆదివారం నూతన బోరు నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ పరిధిలోని ఐదో వార్డులో నీటి సమస్య ఉందని స్థానిక వార్డు మెంబర్ ద్వారా సమస్య తన దృష్టికి రాగానే గ్రామపంచాయతీ నిధులతో నూతన బోరు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ బోర్ మోటార్ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా మారనుందని, గ్రామ ప్రజల సౌకర్యార్థం, వారి అవసరాలను ముందుగా గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవడం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని అన్నారు. భవిష్యత్తులో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ దయ్యాల లక్ష్మిరంజిత్, వార్డు ప్రజలు పల్లెర్ల శ్రీకాంత్, పెద్ది శంకర్, దంసాని శ్రీదర్, కాచు రాజయ్య, సాని సంపత్, కనుమల్ల కొమురయ్య, పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మం ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్మన్ దంపతులు



మంథని ఏప్రిల్ 26 (మనం న్యూస్)శ్రీ పోతులూరి వీర బ్రహ్మం ఆరాధనోత్సవాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ దంపతులు ఓడ్నాల శ్రీనివాస్ - ప్రవళికలతోమున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులతో కలిసి ఆరాధనోత్సవాలను వీక్షిస్తూ కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం చైర్మన్ శ్రీనివాస్ దంపతులు ప్రవళికలను ఆలయ నిర్వహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రచ్చపల్లిలో గంగాదేవి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్



మంథని ఏప్రిల్26 (మనం న్యూస్) : మంథని మండలం రచ్చపల్లి యాదవ్ సంఘ అధ్యక్షులు సింగనవే మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల ఆరాధ్య దైవం అయిన గంగా దేవి అమ్మవారి గుడినిర్మాణానికి ఆదివారం గ్రామ సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ భూమి పూజ చేసి ముగ్గు కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ తో పాటు ఉప సర్పంచ్ గుర్రంసృజన సాధనంధం,మాజీ ఎంపీటీసీ మిరియాలు ప్రసాద్ రావు,మాజీ సర్పంచ్ కందునూరి శ్రీనివాస్,యాదవ్ సంఘ అధ్యక్షులు సింగనవే మల్లేష్, సింగవేన నాగరాజు, ఏదండ్ల సమ్మయ్య, కనవే.కొమురయ్య, కొడారి కొమురయ్య, జగిరి.సంజీవ్,అజయ్ కుమార్,కనవేన రమేష్,సింగనవే అశోక్,మల్లయ్య, సతీష్,రాజయ్య,లింగేష్,ఆషాడంసురేష్, కొమురయ్య, కనవేన.రాజయ్య, రచ్చపల్లి యాదవ సంఘ నాయకులు. గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ సర్పంచ్

మంథని ఏప్రిల్26 (మనం న్యూస్) మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆదివారం ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ-గట్టయ్య,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలు,చేయవలసిన పనుల గురించి మంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను తప్పకుండా నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.



# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంథని మున్సిపల్ పాలకవర్గం



మంథని ఏప్రిల్26 (మనం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా మంథని మునిసిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని శ్రీ వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల.సహేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు ఎల్లంకి వంశీధర్,ఆర్య వైశ్య సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరాహస్వామి దేవాలయ చైర్మన్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్



మంథని ఏప్రిల్26 (మనం న్యూస్) మంథని డివిజన్ పరిధిలోనికమాన్‌పూర్‌లోని ఆది వరాహ స్వామి దేవాలయ చైర్మన్‌గా ఎన్నికైన దామోదర్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయగా,ఈ కార్యక్రమానికి మంథని మునిసిపల్ చైర్మన్ ఓడ్నాలశ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల. సహేందర్ రెడ్డిలు పాల్గొని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం దామోదర్ ను శాలువలతో వారు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రాయికల్, ఏప్రిల్ 26(మనం న్యూస్) బీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని మహితాపూర్, రామాజీపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు పర్సన్ ఇంచార్జీ సాయికుమార్ మరియు సర్పంచ్ లు తలారి నాగమణి, బెజ్జంకి మోహన్, సంగెం కీర్తన-రమేష్, మీనుగు రాజగంగు-అంజయ్య లు కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సి.ఈ.ఒ. ఎలిగేటి రవి కుమార్, మాజీ డైరెక్టర్లు బేతి మోహన్ రెడ్డి , బోడ భూమరాజం, ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు, రైతు నాయకులు, సంఘ సభ్యులు, రైతులు , మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.




# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి




వేములవాడ ఏప్రిల్ 26 (మనం న్యూస్):జన గణన 2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను పట్టణ ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జన గణన ప్రక్రియపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జన గణన ఇది అని, తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. **https://se.census.gov.in** వెబ్‌సైట్ ద్వారా కేవలం 5 నిమిషాల్లో స్వీయ గణన పూర్తి చేయవచ్చని, ఈ వెబ్‌సైట్ పూర్తి సురక్షితమైనదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంటుందని, దీనివల్ల ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఇబ్బంది కలగదని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత వచ్చే 11 అంకెల భద్రపరుచుకోవాలని, మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు దీనిని చూపించి ధృవీకరించుకోవాలని సూచించారు. జన గణన విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేలో అడిగే 34 ప్రశ్నలకు సరైన సమాచారం సేకరించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకోవాలని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి సమయాన్ని ఆదా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసి కేంద్ర కార్యదర్శిగా కొంకటి శ్రీనివాస్

గోదావరిఖని, ఏప్రిల్ 26 (మనం న్యూస్): కార్మిక సంఘం (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఐఎన్‌టీయూసి కేంద్ర కార్యదర్శిగా కొంకటి శ్రీనివాస్‌ను నియమిస్తూ సంస్థ చీఫ్ జనక్ ప్రసాద్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారంలో శ్రీనివాస్ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల హక్కుల కోసం ముందుండి పోరాడాలని పేర్కొన్నారు. సంస్థ యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ కార్మికుల సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు చూపే దిశగా కృషి చేయాలని జనక్ ప్రసాద్ కోరారు. కొంకటి శ్రీనివాస్‌కు విశాలమైన కార్మిక ఉద్యమ అనుభవం ఉందని, ఆయన గతంలో యూత్ కాంగ్రెస్‌లో సేవలందించడంతో పాటు, ఐఎన్‌టీయూసిలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారని అన్నారు. సేఫ్టీ కమిటీ సభ్యుడిగా, ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, అలాగే సోషల్ జస్టిస్ విభాగంలో జాతీయ స్థాయిలో కూడా కీలక బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకంపై శ్రీనివాస్ స్పందిస్తూ తనపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తూ, సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్‌టీయూసీకి చెందిన పలువురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సెంట్రల్) ఎన్.నరసింహారెడ్డి, పి.ధర్మపురి, కావేటి సమ్మయ్య, జెట్టి శంకర్రావు, జనరల్ సెక్రెటరీ అనుగు రవీందర్ రెడ్డి, ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ కే. సదానందం, జనరల్ సెక్రెటరీ అక్రమ పాష తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నామ స్మరణ చేయడం నా అదృష్టం

**-బొంకూర్ సర్పంచ్ శిరీష శ్రీనివాస్**

గొల్లపల్లి ఏప్రిల్ 26(మనం న్యూస్) : ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణ చేయడం నేను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు శిరీష శ్రీనివాస్. ఆదివారం రోజున సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధు-సూదన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం లో ముల్కల శిరీష శ్రీనివాస్,బొంకూర్ గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ అంబేద్కర్ దయవలన మహిళలు ఈ సొసైటీలో గౌరవంగా జీవి స్తున్నారు. మహిళలకు విద్య, పనిచేసే చోట రక్షణ, సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉండడానికి అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల ద్వారానే ఈరోజు మహిళలు రాజకీయాలలో, వ్యాపారాలలో స్థిరపడి ఉన్నతమైన స్థానంలో ఉన్నారు. నేను ఈరోజు బొంకూరు గ్రామానికి మొదటి పౌరురాలుగా ఉన్నాను అంటే అది అంబేద్కర్ గారి దయవలెను అన్నారు. నన్ను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిలిచినందుకు మండల అంబేద్కర్ వాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల



అంబేద్కర్ వాదులు, నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 141వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలి




చిగురుమామిడి: ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మండల కేంద్రంలో 141వ మే డే సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాల ప్రతినిధులు,స్థానిక నాయకులు, రైతులు, కూలీలు, వివిధ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమంలో కార్మిక ఐక్యత, హక్కుల సాధనపై నాయకులు పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ మే డే అనేది ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన గొప్ప రోజు అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల చరిత్రను గుర్తుచేసుకుంటూ, ప్రస్తుత కాలంలో కూడా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధి లోపం, తక్కువ వేతనాలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలు వంటి అంశాలపై పోరాటం అవసరమని అన్నారు. అలాగే చిగురుమామిడి మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, కూలీలు, కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు సహా అన్ని వర్గాల కార్మికులు మే 1న తమ తమ గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించి కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్మికుల మధ్య ఐక్యత పెరిగితేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, అందుకోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. మే డే అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఆటో యూనియన్ సభ్యులు, నిర్మాణ కార్మికులు, హమాలి కార్మికులు, ఇతర కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ర్యాలీ ద్వారా కార్మికుల ఐక్యతను ప్రదర్శించడం, వారి హక్కుల సాధనకు బలం చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య, పొన్నం సంపత్, హమాలి కార్మికులు ఐలయ్య, రాజయ్య, మహేందర్, కొమురయ్య, రాయలింగు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం

బెల్లంపల్లి. ఏప్రిల్ 26 (మనం న్యూస్) : బెల్లంపల్లి లోని బాబు క్యాంప్ బస్తీలో కొలువైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం రోజున అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉదయం 7.30 నిమిషాల నుండి ఉదయం 10:30 నిమిషాల వరకు జ్యోతి ప్రజ్వలన సంకల్పం గణపతి పూజ పుణ్యాహవాచనం రక్షాబంధ న మండప పూజ అష్టోత్తర కలిశాభిషేకం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు ఉదయం 11 గంటలకి లక్ష్మీపతి నవగ్రహ హోమ కార్యక్రమం చేశారు అనంతరం మధ్యాహ్నం 1:30 నిమిషాలకు సామూహిక భజన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు బెల్లంపల్లి పట్టణ పురవీధులలో అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు శోభయాత్ర అనంతరం అమ్మవారికి చక్కెర స్నానం హారతి పవళింపు సేవ కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడి పున్నం చంద్రు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు బాల విజయలక్ష్మి దేవాలయ అధ్యక్షుడు రాచర్ల సుధాకర్ తనుకు నవీన్ పాల్గొన్నారు

# విబిజి రాంజీ చట్టం రద్దు కోసం దేశవ్యాప్త పోరాటం చేయాలి




కరీంనగర్ ఏప్రిల్ 26(మనం న్యూస్): ఉపాధి హామీ కూలీల కు నష్టం చేసే విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసే అంతవరకు దేశవ్యాప్తంగా సంఘటిత ఉద్యమాలు ఉధృతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ముకుందలాల్ మిస్రాభవన్లో ప్రారంభమైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 13వ మహాసభలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ... గత ఉపాధి హామీ చట్టంలో కార్మికులకు ఉన్న సౌకర్యాలు తొలగిస్తూ అనేక అంశాలతో కూడిన కొత్త చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ చట్టం మెయిన్ నుండి అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని కొత్త చట్టంలో పేర్కొన్నప్పటికీ రాష్ట్ర ఒక్క రూపాయి కూడా ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించలేదు. గతంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించే 90% 60 శాతానికి కుదించింది దీనితో రానున్న కాలంలో పేద ప్రజలకు ఉన్న ఉపాధి భరోసాను బిజెపి ప్రభుత్వం దెబ్బతీస్తుందని అన్నారు. సంఘ మహాసభలకు ప్రారంభ చూశికగా జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభలలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పునుటి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరు వాసుదేవరెడ్డి లు ప్రసంగించారు. ఈ మహాసభలలో సంఘం ప్రధాన కార్యదర్శి వర్ణ రాజు ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ , రాయి కంటి శ్రీనివాస్ కనకం దుర్గాప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా కమిటీ సభ్యులు మిర్యాల రవి ,మాడెం శెట్టి యుగేందర్, లక్ష్మయ్య, రేణుక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు



హుజురాబాద్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మరియు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతొ సత్కరించి స్వాగతించారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ తో బోయినపల్లి మండలం రాళ్ల రామన్న పల్లె గ్రామానికి చెందిన ధీమాంత్ కన్నం రఘు సంసరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డి సమ్మయ్య, వేల్పుల మల్లేష్, మారపల్లె మొగిలయ్య, మామిండ్ల మల్లయ్య, మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ములకల శిరీష శ్రీనివాస్



గొల్లపల్లి ఏప్రిల్ 26(మనం న్యూస్) : గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామం బస్టాండులో గ్రామస్తులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు సర్పంచ్ ములకాల శిరీష శ్రీనివాస్. ఈ సందర్భంగా శిరీష శ్రీనివాస మాట్లాడుతూ , ఎండాకాలం ప్రజలకు బస్టాండులో తాగునీటి వసతి కల్పించిన దేవానంది జలంధర్ ,మాదాస్ కార్తీక్ గార్లకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్ వార్డు సభ్యులు పెద్దపల్లి సుధాకర్ ,సాంబార్ గణేష్, యూత్ అధ్యక్షులు కట్ల నరేష్, సులిగే శ్రీనివాస్, దేవానంద్ రాజు, సూరముల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు

ఇల్లందకుంట, ఏప్రిల్ 26 (మనం న్యూస్): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వాసవి మాత బోధించిన అహింస, ఐక్యత సందేశాలను సభ్యులు గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కందెం వేణు, కోశాధికారి గుండా అన్వేష్, రీజినల్ సెక్రటరీ గుండా కేదారి, పూర్వ అధ్యక్షులు వంగల ప్రవీణ్ కుమార్, పూర్వా సెక్రటరీ గుండా శ్రీనివాస్, దేవునూరు వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రాంబాబు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినిలు



లక్షట్టిపేట ఏప్రిల్ 26 (మనం న్యూస్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డిసెంబర్ 6 7 తేదీలలో పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు ఎం. నిహారిక, ఎల్. అక్షయ, బి. హనీ శ్రీ, కె. తేజస్విలు మంచి ప్రతిభ కనబర్చి సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ రమా కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. వారు ఈనెల ఏప్రిల్ 26 నుండి 28 వరకు జరిగే సబ్ జూనియర్స్ జాతీయస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో పాల్గొనబోతున్నారని, ఈ సందర్భంగా పి ఈ టి డి. రమాదేవి, సిహెచ్. మమతలను ప్రిన్సిపల్ గారు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సుందరగిరి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి



చిగురుమామిడి ఏప్రిల్ 26, (మనం న్యూస్) : మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వాల్ పోస్టర్, కరపత్రాలను ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, ఆలయ సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించిన పొన్నం, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సూచించారు. ఈ నెల 27 నుంచి మే 5 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 1 న స్వామి వారి కళ్యాణం, 3న సాంస్కృతిక కార్యక్రమాలు, 4న శకట ఉత్సవం (బండ్లు తిరుగుట )5న రథోత్సవం ,కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వహణాధికారి రాజ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి ..!

గంగాధర, ఏప్రిల్ 26,( మనం న్యూస్ ):జనగణన 2027లో ప్రజలందరూ చురుగ్గా పాల్గొనాలని మధురానగర్ గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం జనగణన నమోదులో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ కోట శ్యామ్ కుమార్, ఎన్యుమరేటర్లు శ్రీలక్ష్మి, నందిని, స్వప్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జామా మసీదు నూతన కార్యవర్గ ఎన్నిక



జైపూర్ , ఏప్రిల్ 26: (మనం న్యూస్) : జైపూర్ మండలం ఇందారం గ్రామ జామా మసీదు కమిటీకి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికల్లో భాగంగా.. ఈసారి అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం రెండు ప్యానళ్లు హోరాహోరీగా తలపడ్డాయి.మసీదు ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎండీ. మొయిజుద్దీన్, ఉపాధ్యక్షుడిగా ఎండీ. ఆశా హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అన్వర్ అలీ ఎన్నికయ్యారు. మెజారిటీ ఓట్లతో గెలుపొందిన వీరిని కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మసీదు అభివృద్ధికి, ముస్లిం సోదరుల ఐక్యతకు కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

## పలు గ్రామాలలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్



గొల్లపెల్లి ఏప్రిల్ 26(మనం న్యూస్) : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మనపేట,ఆత్మకూరు,లక్ష్మీపూర్, రంగదామునిపల్లి,తిరుమలపూర్ గ్రామాలలో వారి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుంది .తప్ప తాలూ మరియు కటింగులు లేకుండా రైతులకు సర్వీస్ చేస్తుంది అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్,సర్పంచులు ముద్దం గౌతమి జాన రెడ్డి,రాజం పోశవ్వ తిరుపతి,కాసం రాజశేఖర్,జెల్ల అఖిల అనిల్,కాషా అంజలి గంగాధర్ సిరికొండ తిరుపతి మ్యాదరి రమేష్ మరియు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ మాజీ మేయర్ గృహప్రవేశ వేడుకల్లో కసిరెడ్డి అనిల్ రెడ్డి

సుల్తానాబాద్ ఏప్రిల్ 26 (మనం న్యూస్) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి అనిల్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పీర్జాదిగూడ మాజీ మేయర జక్కా వెంకట్ రెడ్డి క్రాంతి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పిఏంసి ప్రధాన కార్యదర్శి ఏడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంత్రి హరిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి




గంగాధర, ఏప్రిల్ 26,( మనం న్యూస్ ):శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక ఎస్సై బి. వంశీకృష్ణ, స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. గంగాధర మండలం మధురానగర్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాసవి మాత జయంతి, వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైశ్య సోదరులు మధురా నగర్ చౌరస్తా నలుమూలల బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూం రాజు, నాయకులు దాతు అంజి, గొంటి సంజీవ్, పెంచాల చందు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు విశ్వనాథం నాగరాజు, కోశాధికారి విశ్వనాథం రమేష్, గౌరవ అధ్యక్షులు కమటాల రమేష్, నల్లమాచు హరికిషన్ తోపాటు గంగాధర మండల వైశ్య సోదరులు పాల్గొన్నారు.


## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు



శంకరపట్నం ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మహావిష్ణు స్వరూపుడు కాలజ్ఞాన తత్వవేత్త ఇప్పటికి ప్రపంచంలో దేశంలో ఏదైన వింతజరిగిందంటే అంతా బ్రహ్మంగారు చెప్పినట్టే జరుగుతుందని, భక్తులప్రగాఢవిశ్వాసం, నమ్మకం మహనీయుడు శ్రీ మద్విరాట్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ,సజీవ సమాధి రోజును శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో వెంకయ్య గుట్ట వద్ద, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధక్షుడు , కన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తాటికొండ సదానంద చారి ఆధ్వర్యంలో, ఎరడపల్లి గ్రామంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు ధర్మకర్త పోలోజు మల్లయ్యఆచారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి 333 వ ఆదరణ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలోజు సుమన్ శాస్త్రి, సంఘ ఉపాధ్యక్షులు నర్సింగోజు కృష్ణ, ప్రచార కార్యదర్శి కస్తూరి రమేష్, సంఘం నాయకులు నర్సింగోజు రాజు, జయ ప్రకాష్ వెంకటేశ్వర్లు రాములు చారి సంతోష్ చారి పవన్ చారి అజయ్ నాగుల సత్యనారాయణ, హనుమాన్ దీక్ష పరులు, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కటారి

గొల్లపల్లి ఏప్రిల్ 26 (మనం న్యూస్) : వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కటారి చంద్రశేఖర రావు.గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో ఆదివారం రోజున చిరుత శంకరయ్య -సత్తవ్వ కూతురు అక్షయ వివాహం రాకేష్ తో జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు జగిత్యాల జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, గొల్లపల్లి మండల మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ కటారి చంద్రశేఖర రావు.వారి వెంట ఇట్టి కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ వైస్ ఎంపీటీసీ రామా గౌడ్, ఎ ఎం సి డైరెక్టర్ గుంటుకుల నరసయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ పుట్టపాక సత్తయ్య ,చిరుత శ్రీను మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




బెల్లంపల్లి ఏప్రిల్ 26 (మనం న్యూస్ న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం రోజున బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి రోజును ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి రోజుని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడి పున్నం చంద్రు ఆర్యవైశ్య యోజన సంఘం అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ ముఖ్య అతిథిగా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ స్వాతి రమేష్ మరియు బెల్లంపల్లి పట్టణ కౌన్సిలర్లు నీలి కృష్ణ బండ ప్రవీణ్ శంకర్ సింగ్ మరియు బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26(మనం ప్రతినిధి ):శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా య-ువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

చిగురుమామిడి ,ఏప్రిల్ 26 (మనం న్యూస్) : చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో భక్తులకు కొంగుబంగారమై వెలసిన రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు తేదీ27-04-2026 సోమవారం మామిడి తోరణాల అలంకరణ, ఉదయం:7:00 గంటలకు విభూది ధారణ, మాల దారుణ, ఇదే రోజు 9:00 గంటలకు జలబింద ల కార్యక్రమం అలాగే పంచామృత సహిత జలాభిషేకం, పుట్టకు ధ్వని పోయడం తదితర కార్యక్రమాల పనులు జరుపబడునని గౌడ సంఘం అధ్యక్షులు నాయకులు, పేర్కొన్నారు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు పొందాలని వారుకోలారు



# అలరించిన ఆత్మీయ సమ్మేళనం




మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 26 ( మనం న్యూస్ ) : కాలం మారినా జ్ఞాపకాలు మాత్రం చెరిగిపోవని జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థులు నిరూపించారు. 23 సంవత్సరాల అనంతరం ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందడి చేసింది. ఒకే తరగతి గదిలో చదువుకున్న స్నేహితులు చాలా కాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనాటి గురువులు, స్నేహితులను స్మరించుకున్నారు. విద్యార్థి దశలోని అనుబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు ఆనందంగా పాల్గొన్నారు.

# బాధితులకు దళారుల నుంచి డబ్బులు ఇప్పించాలి

**దళారులను జైలుకు పంపించి బాధితులకు డబ్బులు ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలి**

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదుట టెంట్ వేసుకొని ఆందోళన చేపడుతాం**

**బాధితులతో ఢిల్లీ వెళ్లి పెట్రోలియం శాఖ అధికారులను కలుస్తాం**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి**

గోదావరిఖని, ఏప్రిల్ 26 (మనం న్యూస్): రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్సీఎల్) ఉద్యోగ బాధితులకు దళారుల నుంచి డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి. ఈ మే-రకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరీష్ రెడ్డి మాట్లాడారు. ఎరువుల కర్మాగారం ఉద్యోగ బాధితుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆర్ఎఫ్సీఎల్ బాధితులకు డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. దళారులను జైలుకు పంపించి బాధితులకు డబ్బులు ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలని, బాధితుల డబ్బులతో గోదావరి ఒడ్డున 18 ఎకరాల భూమి తీసుకుంటే దానికి సంబంధించి లే-అవుట్ పర్మిషన్లు కూడా ఎమ్మెల్యే ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు ఇవ్వాల్సిన డబ్బులను పక్కనపెట్టి పర్మిషన్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.

ఉద్యోగాలు వస్తాయని కొందరు బాధితులు భూములు స్థలాలు కుటుంబ సభ్యుల నగలు అమ్మి దళారులకు ముట్ట చెప్పారని గుర్తు చేశారు. దళారులు ఇంకా ఇవ్వాల్సిన డబ్బులను చెల్లించకపోతే వచ్చే మా ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని, మిమ్మల్ని వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ 18 ఎకరాలను 100 నాగళ్ళతో దున్నించి బాధితులకు పరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా బాధితులతో డిల్లీకి వెళ్ళి కేంద్ర పెట్రోలియం శాఖ అధికారులను కలుస్తామన్నారు. ఇంకా వినకపోతే గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట టెంట్ వేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహిద్ పాషా, కో-ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పోలాడి శ్రీనివాస రావు, మాజీ కార్పొరేటర్లు అయిత శివకుమార్, రవి నాయక్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, నడిపల్లి సాయి, టీజీబీకేఎస్ కార్మిక నాయకులు, తెలంగాణ ఉ ద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మాన్ని కాపాడడం మనందరి బాధ్యత





శంకరపట్నం ఏప్రిల్ 26 (మనం న్యూస్) : హిందువుగా పుట్టాం హిందూదేశంలో ఉన్నాం హిందూ ధర్మాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని,ధర్మ హిందూ సమ్మేళనానికి హాజరైన ప్రముఖులు హిందూ ధర్మ ఐక్యతకు పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో శంకరపట్నం లోని వంకాయ గూడెం శివారులో గల శ్రీ మాధవ స్థాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ధర్మ హిందూ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహణ సమితి అధ్యక్షులు కేశవపట్నం గ్రామ ఉపసర్పంచ్ ఆకు బత్తిని విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి హాజరైన వివిధ హిందూ సంఘాల ప్రముఖులు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంకాయ గూడెం గ్రామ సర్పంచ్ వెన్నం మల్లేశం, కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, మురళీధర్ జి ఆర్ ఎస్ ఎస్ విభాగ్, సత్యనారాయణ శర్మ, విజేందర్ రెడ్డి, రమాదేవి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ,కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆంజనేయ స్వాములు, వ్యాపారవేత్తలు వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలరావుపేటలో హిందూ సమ్మేళనం



రామడుగు ఏప్రిల్ 26 (మనం న్యూస్).. రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం మండలంలోని గోపాలరావుపేట తిరుమలాపూర్ గుండి లక్ష్మీపూర్ వెంకట్రావుపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ హిందూ సమ్మేళన పాంప్లెంట్ తోపాటు నవధాన్యాలను ఇస్తూ హిందూ సమ్మేళనానికి రావాలని కోరారు. ఈ సమ్మేళనం గోపాల్రావుపేట శుభం గార్డెన్ లో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని అన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం, సంపూర్ణ వందేమాతర గీతం ఆలపించడం, హోమం ,సాంస్కృతిక కార్యక్రమాలు వక్తల సందేశం ఉంటుందని తెలిపారు. ఆత్మీయ హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు కోరారు.

## స్వీయ గణనకు జిల్లా కలెక్టర్ శ్రీకారం



కరీంనగర్ ఏప్రిల్ 26(మనం బ్యూరో)..జనాభా గణానలో భాగంగా స్వీయ గణనకు జిల్లాలో కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదివారం శ్రీకారం చుట్టారు. కలెక్టర్ స్వయంగా తన వివరాల నమోదు చేసుకొని స్వీయ గణన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జనాభా గణన ఒక జాతీయ కీలక కార్యక్రమం అని పేర్కొన్నారు. ఇది దేశంలోని జనాభా వారి సామాజిక ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందించడంతోపాటు సమర్థవంతమైన ప్రణాళిక సుపరిపాలన వనరుల సమాన పంపిణీకి పునాదిగా నిలుస్తుందన్నారు. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఖచ్చితమైన సమాచారం అందించి జనాభా గణన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కలెక్టర్ తో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి తమ వివరాలు నమోదు చేసుకున్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన శ్రీధర్ దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించిన కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 26 (మనం న్యూస్) : యకిన్ పూర్ ఆరో వార్డు లో ఇల్లెందుల శ్రీధర్ ఇందిరమ్మ గృహప్రవేశం సందర్భంగా జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం త్వరగా ఇల్లు పూర్తి చేసినందుకు అభినందించి నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్, కోరుట్ల ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి గ్రామ, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకట్, మ్యాదరి లక్ష్మణ్ కల్లెం శంకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో నంది విగ్రహ ప్రతిష్టాపన

బెల్లంపల్లి రూరల్, ఏప్రిల్ 26, (మనం న్యూస్ ) : మండలంలోని బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నంది విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ మాసాడి పద్మా గోపాల్ విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



# సేవ్ సింగరేణి

**-రూ,50 వేల కోట్లు బకాయిలు**

**-28న విద్యుత్ సౌధ ముట్టడి**

**-పిలుపిచ్చిన సిఐటియు కార్మిక సంఘం**



కాసిపేట, ఏప్రిల్ 26(మనంన్యూస్) కార్మికుల సమస్యలు, హక్కుల సాధన లేదా ఆర్థికపరమైన విషయాలపై నిరసనలు, ఆందోళనలు, యాజమాన్యాలపై ఒత్తిడికి ఉత్పత్తులను స్తంభింప చేసేందుకు సమ్మె పోరాటాలకు పిలుపివ్వడం కార్మిక సంఘాల పోరాటక్రమంలో ఒక భాగం. కానీ ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న సింగరేణి కంపెనీ రక్షించుకోక పోతే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా తలచి, ఇతర సంస్థ ల నుండి కంపెనీకి రావాల్సిన రూ,కోట్లు బకాయిలు రాబట్టి, ఊతం ఇవ్వాలనే మంచి లక్ష్యంతో విద్యుత్ సౌధ ముట్టడికి సీటు కార్మిక సంఘం పిలుపు ఇవ్వడం విశేషం. సింగరేణి ఏటా తన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ, దాన్ని సాధిస్తూ, బొగ్గు కొనుగోలుదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సరఫరా చేస్తుండడమే కాకుండా కంపనీ సాధిస్తున్న వార్షిక లాభాల్లో నుండి కొంత శాతం వాటా గా కార్మికులకు అందిస్తున్న కంపనీ గా, దేశంలోని ఇతర ఉత్పత్తి సంస్థలకు స్ఫూర్తిగా వుంటున్నది. ఈ క్రమంలో కంపెనీలో ప్రభుత్వాలు, రాజకీయ నాయకుల జోక్యం పెరిగి, సంస్థ పురోగతికి, స్వయం నిర్ణయాలు తీసుకునే అధికారం నుండి మెల్లమెల్లగా పక్కకు తొలగే పరిస్థితులు నెలకొన్నాయి. కొంత కాలంగా కంపనీ లో కొత్త గనుల ఏర్పాటు లేక, ప్రభుత్వ రంగ సంస్థల నుండి సింగరేణి కంపెనీకి రావాల్సిన సుమారు రూ, 50 వేల కోట్ల బకాయిలు చెల్లింపులు లేక పోవడంతో సంస్థలో అనిశ్చితి పరిస్థితులు ఏర్పడ్డాయని, దాంతో కార్మికుల నెలసరి చెల్లించాల్సిన వేతనాలు, రిటైర్డ్ కార్మికుల టర్మినల్ బెనిఫిట్స్ కోసం బ్యాంకుల చుట్టూ యాజమాన్యం చక్కర్లు కొడుతున్నదని సంఘాలు అంటున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కంపనీ మనుగడ కష్టసాధ్యంగా మారడం, దాన్ని బూచిగా చూపెట్టి ప్రభుత్వాలు బొగ్గు గనులను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టడం చేస్తాయని, అందుకే వేల కుటుంబాలకు భరోసానిచ్చే సింగరేణి నీ బతికించుకోడానికి, విద్యుత్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థ ల నుండి బకాయిలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్ గా ఈ నెల 28న హైదరాబాద్ లోని విద్యుత్ సౌధ ముట్టడి ఆందోళన కార్యక్రమానికి పిలుపు ఇచ్చినట్టుగా సిఐటియు నాయకులు అంటున్నారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు గనులు, డిపార్ట్మెంట్ లపై సభలు,సమావేశాలతో కార్మికులను చైతన్యం చేస్తున్నారు. ముట్టడి కార్యక్రమానికి తరలివచ్చి, ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఏమైనా సంస్థ ఉంటే కార్మికులు ఉంటారని, ఆ కంపెనీని రక్షించుకోవడం కార్మిక సంఘాలు, కార్మికుల బాధ్యతగా నాయకులు పేర్కొనడం గమనార్హం. సంస్థలో భయానక పరిస్థితులు. అల్లి రాజేందర్, సీటు డివై జనరల్ సెక్రెటరీ. సింగరేణిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. కొత్త గనుల రాక పోవడం, కొత్త నియామకాలు జరుగక పోవడం, సంస్థకు రావాల్సిన కోట్ల రూపాయల్లో బకాయిలు కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురిచేస్తున్నాయి. కంపనీ రక్షించుకోకుంటే కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకం కానుంది. అందుకే కార్మిక వర్గం ఏకమై కంపెనీకి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, విద్యుత్ సౌధ వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో అధికంగా పాల్గొని విజయవంతం చేయాలి.

## కన్నం రఘున్న ఆశయాలను కొనసాగించి తెలంగాణలో బహుజన రాజ్యం సాధిస్తాం



బోయినపల్లి, ఏప్రిల్ 26(మనం న్యూస్ ): రామన్నపేటలో బహుజన నాయకుడు ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్ పార్టీ తొలితరం ఉద్యమ నాయకుడు మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం రఘు గత వారం రోజుల క్రితం మరణించిన విషయం మనందరికీ తెలిసిందే ఆదివారం ఆయన సంస్మరణ సభను రామన్నపేటలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ హాజరై మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో కన్నం రఘున్న ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణలో బహుజన రాజ్యం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ రఘున్న కన్న కలలు ఆశయాలు నెరవేర్చాలంటే ఈ బహుజన సమాజం మొత్తం ఇతర పార్టీలకు అమ్ముడుపోకుండా బహుజన సమాజ్ పార్టీని గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. తెలంగాణలో కన్నం రఘున్న ను కోల్పోవడం బహుజన సమాజ్ పార్టీకి తీరని లోటని ఆయన వ్యాఖ్యానించారు అదేవిధంగా కన్నం రఘున్న ఆశయాలు కొనసాగించడానికి ఆయన కలలు నిజం చేయడానికి మేమంతా కంకణ బద్ధులై పని చేస్తామని ఆయన చెప్పారు అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఆయన కన్న కలల్ని నిజం చేయడానికి ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ఆయన కన్న కళల్ని సహకారం చేయడానికి అదే విధంగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శాయ శక్తుల ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు. కాన్సిరాం గారు చెప్పినట్లు బహుజన ప్రజలను కన్విన్స్ చేయాలి అదేవిధంగా మన్వాదులను కన్ఫ్యూజ్ చేయాలి అనే సిద్ధాంతంతో ఈరోజు నుండి ముందుకెళ్తూ తప్పకుండా రానున్న రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. కన్నం రఘున్న కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ మరియు నేను వ్యక్తిగతంగా అండగా ఉంటానని ఆయన చెప్పారు.అదేవిదంగా కవిత కొత్త పార్టీ పేరుతో మరోసారి ఈ బహుజన ప్రజలను మోసం చేయడానికి వస్తుందని దీన్ని బహుజన తిప్పి కొట్టాలని అయన సూచించారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బిఎస్పీ సీనియర్ నాయకులు అంకని భాను వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున బిఎస్పీ నాయకులు అంబేద్కర్ వాదులు కన్నం రఘున్న అభిమానులు విద్యావంతులు మేధావులు అందరు హాజరై సంస్మరణ సభను విజయవంతం చేశారు.

# లొత్తునూరులో ఈతకు వెళ్లి బాలుడు మృతి

గొల్లపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్): పెళ్లి వేడుకలో పాల్గొన్న తర్వాత సరదాగా ఈత కోసమని వెళ్లిన బాలుడు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన సంఘటన జగిత్యాల జిల్లాలో విషాదాన్ని నింపింది. బుగ్గారం మండలం బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి రితేష్ (13) గొల్లపల్లి మండలం లొత్తునూరు గ్రామంలో జరిగిన పెళ్లి వేడుకకు హాజరయ్యాడు. మధ్యాహ్న సమయంలో స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో సరదాగా ఈత కొట్టే ప్రయత్నం చేశాడు. అయితే ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే రక్షణ చర్యలు చేపట్టినా అప్పటికే బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. బావులు, చెరువులు వంటి ప్రమాదకర నీటి వనరుల్లో ఈత కొట్టకుండా ఉండాలని, ముఖ్యంగా పిల్లలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తల్లిదండ్రుల సమక్షంలోనే ఈత నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల, వారి నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు.

# వైభవంగా 'దుబ్బమీద పెద్దమ్మ' జాతర



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 'దుబ్బమీద పెద్దమ్మ' తల్లి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం మండల పరిధిలోని శివారు ప్రాంతంలో కొలువై ఉన్న అమ్మవారికి భక్తులు ఘనంగా 'అద్దకం' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పురవీధుల గుండా ఆలయం వరకు శోభాయమానంగా ఊరేగించారు. ఈ వేడుకల్లో భాగంగా పోతరాజుల విన్యాసాలు, తీన్మార్ దప్పు చప్పుళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివసత్తుల పూనకాలు, భక్తుల కోలాటాలతో ఇబ్రహీంపట్నం వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ జనసమితి పార్టీ ఇంచార్జ్ శ్రీ కంతి మోహన్ గారు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పోలీసులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు అనంతరం అమ్మవారిని ఆలయంలో పునఃప్రతిష్ఠించి మహా మంగళహారతి ఇచ్చారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా లాయక్ పాషా

వేములవాడ,ఏప్రిల్ 26(మనం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడిగా నియమితులైన టీయూడబ్ల్యూ హెచ్-143 జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషాను వేములవాడ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఘనంగా సన్మానించారు. ఆదివారం లాయక్ పాషాను మర్యాదపూర్వకంగా కలిసిన రఫీక్, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ లాయక్ పాషాకు జిల్లా అక్రెడిటేషన్ కమిటీలో సభ్యుడిగా అవకాశం దక్కడం హర్షణీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తికి ఈ పదవి దక్కడం వల్ల జిల్లాలోని జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం జిల్లాలో యూనియన్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పట్టణ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని రఫీక్ తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొని లాయక్ పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.



# పోచమ్మ బోనాల ఉత్సవానికి హాజరైన మేయర్



రామడుగు ఏప్రిల్ 26 (మనం న్యూస్).. రామడుగు మండలం వన్నారం గ్రామం లోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవానికి కరీంనగర్ మేయర్ కోలాగని శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ అనేది హిందువుల పురాతన ఆచారం అని పాడి పంటలు బాగుండాలని, ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషం తో ఉండాలని దేవుళ్ళకు బోనాల చేస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, బీజేపీ రామడుగు మండలం అధ్యక్షులు, తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్ రెడ్డి,గుంట అశోక్, శేవ్వాళ్ళ అక్షయ్, కొండ్రా శ్రీనివాస్, గ్రామం ఉపసర్పంచ్ బండారు లక్ష్మణ్, కొక్కెరకుంట ఉపసర్పంచ్ వేముండ్ల కుమార్, దయ్యాలా రాజు, బత్తిని శంకర్, దర్శనలా రాము, జాడి వంశీ, వరాల శ్రీనివాస్, వరాల మహిపాల్, వరాల అనిల్, గుర్తురి రమేష్, గోళ్ళే శ్రీనివాస్, కారం రవి ప్రసాద్, గజ్జెల రమేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వరాల రాము , వరాల కనకయ్య, సంఘం ప్రతినిధులు, పెద్దమనుషులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం



మెట్ పల్లి ఏప్రిల్ 26 ( మనం న్యూస్ ) వాసవి మాత జయంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటిం చడం. హర్షించదగ్గ విషయమని మున్సిపల్ చైర్మన్ మైలారపు లిం బాద్రి అన్నారు. ఆదివారం పట్టణం లోని ఆర్య వైశ్య సంఘం అధ్య ర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి దేవాలయంలో. అమ్మ వారి జయంతి వేడుకల్లో. మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఆశిం చదగ్గ విషయం అన్నారు. అధికారికంగా ప్రకటించిన సంద ర్భంగా తె లంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నుమల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలతో అభిషేకం చేసిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు లు. వా రితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, 10వ వార్డు కౌన్సిల ర్ మునుగొండ నరేష్,11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్, 20వ వార్డు కౌన్సిలర్ మసూల ప్రవీణ్, 21వ వార్డు కౌన్సిలర్ అజీమ్, నా యకులు గజం రవికాంత్, రైసోద్ది న్, మరియు ఆర్య వైశ్య సంఘ స భ్యులు, మహిళలు తదితరులు న్నారు.

# కవ్వంపల్లి మహా కుటుంబం నుంచి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



మానకొండూరు ఏప్రిల్ 26(మనం న్యూస్)..ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న కవ్వంపెల్లి ఇంటి పేరు గల వారందరూ కలిసి "కవ్వంపెల్లి మహా కుటుంబం"గా ఏర్పడి, పరస్పర సహకారం , సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో సభ్యులు సమిష్టిగా సేకరించిన నిధులతో పెద్దపెల్లి జిల్లా, ఎలిగేడ్ మండలం, సుల్తానుపూర్ గ్రామంలో కీ.శే. కవ్వంపెల్లి సత్తయ్య కుటుంబం , కీ.శే. కవ్వంపెల్లి రాజయ్య కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపెల్లి సత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం, కవ్వంపెల్లి రాజయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాలను సహాయంగా అందించారు. అలాగే వారి బాధలను పంచుకుంటూ ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ కవ్వంపెల్లి మహా కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కవ్వంపెల్లి భూమేష్,సమన్వయ కర్త, కవ్వంపెల్లి మహా కుటుంబం, సుల్తానుపూర్ సర్పంచ్ కవ్వంపెల్లి బాపయ్య,కవ్వంపెల్లి కనుక రాజు, ఎస్ జి టి, భూపాతిపూర్ ఏ వై సి ప్రెసిడెంట్ కవ్వంపెల్లి సంపత్, కవ్వంపెల్లి మనోహర్, సుల్తానుపూర్ గ్రామానికి చెందిన కవ్వంపెల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ప్రైవేటు ఉపాధ్యాయుడు నాగరాజు



మెట్ పల్లి ఏప్రిల్ 26 ( మనం న్యూస్ ) పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజుభాయ్.అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యు లు ఆదివారం.డోనర్ కోసం వెతుకు తూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మెట్ పల్లి పట్టణంలోని విస్డం హై స్కూల్ లో ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు పోతుగంటి నాగరాజు కు సమాచారం తెలుపగ నాగరాజు వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం ఇచ్చారు. అత్యవసర సమయంలో 3వ సారి రక్తదానం చేసిన నాగరాజు ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సాయి సంజీవని హాస్పిటల్ డాక్టర్ త్రిలోక్, రక్తదాత ల అనుసంధాన కర్త ఉదయ్ కుమా ర్, విస్డం హై స్కూల్ యాజమా న్యం మరియు సిబ్బంది స్నేహితు లు తదితరులు అభినందించారు.

# మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



మంథని ఏప్రిల్26 (మనం న్యూస్) : మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళన అధ్యక్షులు కర్నె హరిబాబు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్నె హరిబాబు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన మంథని కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించబడనున్న విరాట్ హిందూ సమ్మేళనానికి హిందువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అలాగే విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్,ఆర్ఎస్ఎస్ మంథని ఖండ కార్యవాహ గర్రెపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సమాజంలో ఐక్యత, ధార్మిక చైతన్యం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు"గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళన సమితి సభ్యులు కనుకుంట్ల స్వామి, మాడిశెట్టి సురేందర్, మాడిశెట్టి సుదర్శన్, బొడ్డు సతీష్,దువ్వ తిరుపతయ్య,లింగం శంకర్,కొమురవెల్లి హరీష్,నామని నగేష్, తూర్పాటి రాము, కొమురవెల్లి కిరణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.

# సామూహిక నామకరణ కార్యక్రమం



కాసిపేట, ఏప్రిల్ 26(మనంన్యూస్)కాసిపేట మండలం ఇప్పలగూడ గ్రామం లో ఆదివారం పరమహంస సద్గురు పులాజీ బాబా ధ్యాన కేంద్రంలో చిన్నారులకు సమూహిక నామకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాల మధ్య భక్తి గీతాలు, భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల శ్రీ రామ పిల్లల దవాఖాన ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వేసవి జబ్బులు, జాగ్రత్తల పై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్రం అధ్యక్షులు పెంద్రం రాజు, ఆత్రం భగవత్, వైద్యులు బొద్దుల రాజేష్, మనీషా, సర్పంచ్ లు, ఆదివాసీలు, పోలవేని పోషం, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో స్వీయ గణన ప్రక్రియను ప్రారంభించిన మేయర్



గోదావరిఖని, ఏప్రిల్ 26 (మనం న్యూస్): జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను వినియోగించుకొని ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజుతో కలిసి స్వీయ గణనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... రామగుండంలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఇక్కడి జనాభా లెక్కల్లోనే నమోదు చేసుకోవాలని కోరారు. పదేళ్ల పాటు అమల్లో ఉండే ఈ జనగణన ఆధారంగానే నిధుల విడుదల, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయని తెలిపారు. స్వస్థలం వేరే చోట ఉన్నప్పటికీ ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశంలోనే నమోదు కావడం అవసరమని సూచించారు. స్వీయ గణన ద్వారా సమయం ఆదా కావడంతో పాటు వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని పేర్కొన్నారు. నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ... జనగణనలో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు ఎక్కడ ఉన్నా, నివాసం ఉన్న ప్రదేశంలోనే నమోదు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో నమోదు అనంతరం ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఐడీ నంబర్ తెలపడం ద్వారా ధృవీకరణ జరుగుతుందని వివరించారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ... **https://se.census.gov.in** లింక్ ద్వారా స్మార్ట్‌ఫోన్ సహాయంతో స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఈ అవకాశం ఉండగా, మే 11 నుంచి ఎన్యూమరేటర్లు హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌ల వారీగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్వీయ గణన పోస్టర్‌ను ఆవిష్కరించగా, జిల్లా సెన్సస్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ప్రొజెక్టర్ సహాయంతో స్వీయ గణన విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలని కవిత, ముస్తాఫా, వద్దూరి రవి, దాసరి సాంబమూర్తి, చిదురాల నాగరాజు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వార్డు అధికారులు, అసిస్టెంట్ లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం రైతులు అధైర్య పడవద్దు

కోరుట్ల ఏప్రిల్ 26 (మనం న్యూస్) రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కేవలం ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుజువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకీన్‌పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడారు రైతులసంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందనితెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మినష్టపోవద్దని సూచించారు. మద్దతు ధరతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, నాణ్యతా ప్రమాణాలు పాటించిధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి, పాక్స్ సీఈఓ తాజొద్దీన్ బాబా పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభంపట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాక్స్ సిబ్బంది, పలువురుకాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

